సాక్షి తిరుపతి
ఆదివారం । 5 । ఫిబ్రవరి । 2023



తిరుపతి బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు రూ.58,890

22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,260

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో) రూ.69,800

రిటైల్ వెండి గ్రాము రూ.71.80

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	32	18
చిత్తూరు	33	17
తిరుమల	28	14
గూడూరు	33	19
నగరి	33	18



వైభవంగా శ్రీవారి కల్యాణం

రాపూరు: పెంచలకోనలో శనివారం దేవదేవేరుల కల్యాణం కనులపండువగా జరిగింది. శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

సంక్షేమానికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం పలు సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల ముఖఆధారిత హాజరు అమలులో భాగంగా ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సోమవారం నుంచి క్షేత్రస్థాయిలో వెల్ఫేర్ అసిస్టెంట్‌లు బెనిఫిషరి అవుట్ రీచ్ ప్రోగ్రాం సర్వే చేపట్టాలని చెప్పారు. అంగన్‌వాడీ సెంటర్లను మరింత పటిష్టం చేయాలన్నారు. సమీక్షలో డీపీఓ రాజశేఖర్‌రెడ్డి, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు జ్యోతి, రాధమ్మ, డీఎల్‌డీఓ సుశీలాదేవి, జిల్లా మత్స్యశాఖ అధికారి చాంద్‌బాషా, డీసీసీబీ బ్యాంక్ అధికారులు శంకర్ బాబు, ఉమామహేశ్వరరెడ్డి, వాణి పాల్గొన్నారు.

బిందు సేద్యానికి బాసట!

● మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



బండకిందపల్లెలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులతో మంత్రి పెద్దిరెడ్డి



డ్రిప్ పరికరాల పంపిణీని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఫజులుపేట టీడీపీ నేతలు

రొంపిచెర్ల : బిందు సేద్యానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బండకిందపల్లె పంచాయతీలో 50 మంది రైతులకు రూ.61.45లక్షల విలువైన డ్రిప్ పరికరాలను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 4,935 మంది రైతులకు రూ.40.87 కోట్ల విలువైన బిందు పరికరాలను 90శాతం రాయితీపై అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పీడీ మధుసూదన్‌రెడ్డి, ఏపీడీ రమణారెడ్డి, ఉద్యానశాఖ అధికారి సంతోషికుమారి, ఎంపీఏఓ గాయత్రి , ఏఓ సుధారాణి, ఏఈఓ ఖాదర్‌బాషా, సచివాలయ సహాయకులు శ్రావణి, నర్మద, సుజాత, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు

పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి సొంత మండలం బొమ్మయ్యగారి పల్లె, బండకిందపల్లె పంచాయతీ ఫజులుపేట, సర్వర్‌పేట గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి టీడీపీలో గుర్తింపు లేదని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోనే ముస్లిం మైనారిటీల సంక్షేమం సాధ్యమని తెలిపారు. టీడీపీనాయకులు ముస్లింలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు కోటా వెంకటరమణ, అన్వర్ బాషా, డాక్టర్ శ్రీనాథ్, కుమార్, విజయభాస్కర్ రెడ్డి, సురేంద్రరెడ్డి, కిషోర్, రఫీ, సలీం, షౌకత్ పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో వార్షిక తనిఖీలు



డీసీఆర్బీని తనిఖీ చేస్తున్న అనంతపురం రేంజ్ డీఐజీ రవిప్రకాష్

తిరుపతి క్రైం: సాధారణ వార్షిక తనిఖీల నిమిత్తం శనివారం అనంతపురం రేంజ్ డీఐజీ ఎం.రవిప్రకాష్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వివిధ విభాగాలకు చెందిన రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సర్వీస్ పరమైన విషయాలు, సంక్షేమ విషయాలలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లా స్పెషల్ బ్రాంచ్(ఎస్‌బీ), డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో(డీసీఆర్‌బీ)లను కూడా తనిఖీ చేశారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఉన్నది ఉన్నట్టు, జరిగినది జరిగినట్టు చెప్పాలని సూచించారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటరావు, ఏఓ కిషోర్‌కుమార్, ఏసీబీ డీఎస్‌బీ సురేందర్‌రెడ్డి, సీఐలు రామకృష్ణాచారి, శ్రీనివాసులు, డీసీఆర్‌బీ సీఐ చంద్రశేఖర్‌పిళ్లై పాల్గొన్నారు.

దూసుకొచ్చిన మృత్యువు

● బైక్‌ను ఢీకొట్టిన కారు
● ప్రమాదంలో తండ్రి, కుమార్తె మృతి
● కుమారుడి పరిస్థితి విషమం
● అతివేగం, నిద్రమత్తే కారణమా?



నుజ్జునుజ్జు అయిన కారు



రెండుగా విడిపోయిన మోటారు సైకిల్





ప్రతాప్ (ఫైల్) , వైష్ణవి (ఫైల్)

రాపూరు: అనారోగ్యంతో పిల్లలను ఆస్పత్రికి తీసుకెళ్లి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో కారు రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. బైక్‌ను అతివేగంగా ఢీకొట్టడంతో తండ్రి, కుమార్తె అక్కడికక్కడే మృతిచెందగా.. కుమారుడిని ఆస్పత్రిపాలు చేసింది. ఈ ఘటన శనివారం మండలంలో విషాదాన్ని మిగిల్చింది. పోలీసులు, స్థానికుల కథనం.. రాపూరు మండలం, గుండవోలు గ్రామానికి చెందిన గంగోటి ప్రతాప్(38), ప్రభావతమ్మ దంపతులకు వైష్ణవి (11), సిద్ధార్థ (8) పిల్లలు. కొన్ని రోజులుగా పిల్లలిద్దరికీ జ్వరాలు రావడంతో ఇద్దరినీ తండ్రి ప్రతాప్ రాపూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాడు. తర్వాత అక్కడి నుంచి బైక్‌లో ముగ్గురూ తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో వెలుగోడు జంక్షన్, ఏపూరు జాతీయ రహదారిపై పెంచలకోన నుంచి రాపూరు వైపు వస్తున్న ఇన్నోవా కారు అతివేగంగా బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌తోపాటు దానిపై ఉన్న ముగ్గురూ ఎగిరి పొదల్లో పడిపోయారు. ప్రతాప్, వైష్ణవి అక్కడికక్కడే మృతిచెందగా సిద్ధార్థ రోడ్డుపక్కన ఉన్న ముళ్ల చెట్టులో ఇరుక్కుపోయాడు. మోటారు బైక్ రెండుగా తునాతునకలైంది. కారు ముందుభాగం నుజ్జునుజ్జు అయ్యింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘనా స్థలానికి చేరుకుని ముట్టచెట్టులో ఇరుక్కుపోయిన సిద్ధార్థను అతికష్టం మీద బయటకు తీశారు. తర్వాత హైవే వాహనంలో రాపూరు ప్రభుత్వ ఆస్పత్రికి.. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తీసుకెళ్లారు. ప్రతాప్, వైష్ణవి మృతదేహాలను రాపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి.. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

గుక్కపెట్టిన గుండవోలు!

ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతిచెందడంతో గుండవోలు గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. అందరికీ తలలో నాలుకలా ఉన్న ప్రతాప్ దూరమవ్వడంతో గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. ఎవరికి ఏ సాయం కావాలన్నా చేసేవాడని తలచుకుంటూ కుమిలిపోయారు.

నాకు దిక్కెవరు దేవుడా..!

ప్రతాప్ భార్య ప్రభావతమ్మ రోదించిన తీరు కలచివేసింది. 'ఆస్పత్రికి అని వెళ్లిన వారు సంతోషంగా తిరిగివస్తారనుకున్నాను.. ఇంతలో ఆ దేవుడు తీసుకెళ్లాడా నాయనా..!.. నేను ఎలా బతకాలి దేవుడా..' అంటూ మృతదేహాలపై పడి రోదించడం చూపరులకు కన్నీళ్లు తెప్పించింది. కాగా ప్రతాప్ జేసీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా పిల్లలు స్థానిక ప్రాథమిక పాఠశాలలో 5, 4 తరగతులు చదువుతున్నారు.

నిద్రమత్తే కొంపముంచిందా..?

కర్ణాటక నుంచి రాపూరు మీదుగా గూడూరు వైపు వెళ్తున్న ఇన్నోవా కారులో డ్రైవర్ తోపాటు మరో వ్యక్తి ఉన్నారు. సుదీర్ఘ ప్రయాణంతో డ్రైవర్ అలసిపోయినట్టు తెలుస్తోంది. దీనికారణంగానే నిద్రమత్తులోకి జారుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వారిద్దరూ అక్కడి నుంచి పారిపోయినట్టు గుర్తించారు. కారు నంబర్ ఆధారంగా వారిని గుర్తిస్తామని ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.



చెట్టుకొమ్మలో ఇరుక్కుపోయిన చిన్నారి సిద్ధార్థ

ఆనందించేలా!



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి విచ్చేసే యాత్రికులను ఆకట్టుకునేలా ఆలయ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు, బసవయ్యపాళెం చెక్‌పోస్టు వద్ద నంది సర్కిల్ నిర్మించారు. స్వామివారి వాహనం నందిని ఆకర్షణీయంగా తీర్చిద్దారు. విజయవాడ, నెల్లూరు వైపు నుంచే వచ్చే యాత్రికులకు ఆధ్యాత్మి భావన కలిగించేలా రూపొందించారు. నంది సర్కిల్‌కు రాగానే శ్రీకాళహస్తి వచ్చిందని తెలిసేలా ఏర్పాట్లు చేపట్టారు.

కొండను తవ్వి ఎలుకను పట్టారు!

– రూ16.92 కోట్ల పనులకు గాను రూ.3,729 రికవరీ
–ఏపీఓ, ఈసీ సస్పెన్షన్

పెళ్లకూరు: కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా.. 2020–22లో రూ.16,92,92,230 నిధులతో 1,022 పనులు చేయగా కేవలం రూ.3,729 రికవరీ చేశారు అధికారులు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం సామాజిక తనిఖీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. దీనికి పీడీ శ్రీనివాసప్రసాద్ ముఖ్యఅతిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఉపాధిహామీ పథకం కింద నాటిన మొక్కల్లో కనీసం 25 శాతం కూడా లేవన్నారు. వర్క్‌ఫైల్స్ , మాస్టర్ ఇష్యూ రిజిష్టర్స్, 7 రిజిష్టర్స్ నమోదు చేయకుండా జరిగిన నిధుల వ్యయంపై పూర్తి బాధ్యత వహించాల్సిన ఏపీవో ధయానంద్, ఈసీ భానుశేఖర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారిని సస్పెండ్ చేస్తున్నట్టు వెల్లడించారు. ఫీల్డ్ అసిస్టెంట్లుకు ప్రతినెలా రొడీమాములు కింద జీతాలు మంజూరు చెయ్యాలా..? అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈనెల 10వ తేదీలోపు ఉపాధి పనులకు సంబంధించి మండల స్థాయి రికార్డులు సమర్పించకపోతే ఫీల్డ్ అసిస్టెంట్లు నుంచి ఏపీవో వరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, జిల్లా విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి, ఐకేపీ ఏపీడీ పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

స్వార్థ చింతన విడనాడాలి

- వ్యాసాశ్రమ పీఠాధీశులు సద్గురు పరిపూర్ణానందగిరి స్వామి
- ఏర్పేడు వ్యాసాశ్రమంలో ఘనంగా 86వ అఖండ గురుపూజోత్సవాలు

రేణిగుంట, ఏర్పేడు: అన్ని జీవుల్లోకెల్లా మానవ జన్మ ఉత్కృష్టమైనదని, విశ్వ మానవాళి స్వార్థ చింతనను విడనాడాలని ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధీశులు సద్గురు పరిపూర్ణానందగిరి స్వామి అన్నారు. 86వ అఖండ గురుపూజ మహోత్సవాల్లో భాగంగా శనివారం ఆశ్రమంలోని అధిష్టాన మందిరంలో శాస్త్రోక్తంగా స్త్రీల పూజ నిర్వహించారు. తొలుత ఆశ్రమ కల్యాగురుకులం విద్యార్థినులు, మహిళా భక్తులు స్వామివారిని పండరి భజనలు, కోలాటాల నడుమ అధిష్టాన మందిరానికి తీసుకొచ్చారు. ఆయన మందిరానికి చేరుకుని అక్కడ కొలువైన వ్యాసాశ్రమ వ్యవస్థాపకులు సద్గురు మళయాళస్వామి శ్వేతశిలా విగ్రహానికి పూలమాలలు వేసి పూజించారు. అనంతరం ఆశ్రమ విద్యార్థినులు, మహిళలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేదమంత్రాలను పఠిస్తూ సాధుపుంగవులు స్వామి వారికి పాదుకుల పూజ నిర్వహించారు. భక్తులు స్వామివారిని తులాభారం నిర్వహించి పుష్పకిరీటం ధరింపజేశారు. ఆశ్రమ ప్రాంగణమంతా విశేష పుష్పాలంకరణ, అరటి తోరణాలు కట్టి శోభాయమానంగా అలంకరించారు. అనంతరం పీఠాధిపతి మాట్లాడుతూ ప్రతిఏటా ఎంతో వైభవంగా నిర్వహించే గురుపూజలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వందలాది మంది భక్తులు రావడం సంతోషకరమన్నారు. దయగల హృదయమే భగవన్నిలయమన్న మళయాళయతీంద్రుల దిశానిర్దేశాన్ని పాటిస్తూ ఆశ్రమాన్ని హైందవ సనాతన ధర్మవ్యాప్తికి కేంద్రబిందువుగా తీర్చిదిద్దామని చెప్పారు. వ్యాసాశ్రమంలో 86 ఏళ్లుగా ప్రతియేటా అఖండ గురుపూజా మహోత్సవాలు జరుపుకోవడం దైవేచ్ఛనన్నేరు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి విద్యార్థినులు ప్రదర్శించిన భక్తిరస సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శివరాం స్వామి, విమలానందస్వామి, ఆశ్రమ మేనేజర్ మన్యం అమరనాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


పూజలందుకుంటున్న సద్గురు పరిపూర్ణానందగిరి స్వామి

పట్టాలు తప్పిన గూడ్స్

– తప్పిన ప్రమాదం



రేణిగుంట: రేణిగుంట రైల్వే స్టేషన్‌లోని సౌత్ క్యాబిన్ వద్ద శనివారం పట్టాలు మారుతున్న క్రమంలో గూడ్స్‌లోని రెండు బోగీలు పట్టాలు తప్పాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. తమిళనాడు రాష్ట్రం, వడిపట్టి నుంచి బిహార్ రాష్ట్రం, బాగలకీకోటకు ట్రాక్టర్ల లోడ్తుతో 25 బోగీలుతో వెళుతున్న గూడ్స్ రేణిగుంట రైల్వే స్టేషన్ సౌత్ క్యాబిన్ వద్దకు చేరుకుంది. ఈ క్రమంలో పట్టాలు మారుతుండగా ఇంజిను వెనుక వైపు ఉన్న మూడు, నాలుగు బోగీలు పట్టాలు తప్పి రాళ్లలో కూరుకుపోయాయి. వెంటనే అప్రమత్తమైన రైల్వే సాంకేతిక అధికారులు, సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని అర్ధగంట వ్యవధిలో గూడ్స్ రైలు చక్రాలను సరిచేశారు. ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా పునరుద్ధరించారు. రైల్వే డీఎస్పీ షేక్‌షాను ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

THE ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
DISTRICT OFFICE, COLLECTORATE COMPOUND, 6TH FLOOR, PADMAVATHI NILAYAM, TIRUPATHI-517501.

No.P.Admn.Acct.Gr.III(cont.)/2022 Dated: 30.01.2023.

EMPLOYMENT NOTIFICATION

Applications are Invited from the interested and local eligible candidates (Newly formed Tirupati District Jurisdiction only) for recruitment of (1) OneAccountant Grade.III on Contract basis for a period of (1) One Year in APSCSCL to work at the District Office, APSCSCL, Tirupati through District Selection Committee headed by the Joint Collector & EOED. The details are detailed hereunder:
The requisite qualification and the monthly remuneration details are as follows.

S. No	Category of Posts	No. of Post	Desired Qualification and Experience	Experience	Monthly Remuneration	Maximum Age Limit
1.	Accountant Grade-III On Contract basis	01	CA /CMA 1) Semi qualified i.e. Inter passed. II) Computer skills Preference will be given to Two (2) years experience In relevant skills.	5 Points (Preference will given to the candi dates having experience in Govt. Depart ments/Semi Govt.with reasonable evidence).	Rs. 30,000/-	a) General : 35 years b) Reserved: 40 years

Merit of basis Academic Qualification : 75 Marks / Points
Additional Qualifications : 20 Points.
a) Other Professional qualifications with Inter Passed (CA/CMA/CS) - (5 points)
b) Graduation /Post Graduation in Commerce- (15 points)

Therefore, all the Interested candidates shall send their applications along with the copies of Certificates of Date of Birth, Educational Qualifications and Experience etc.through e-mall to the dmcsctirupati @gmail.com and the last date for receipt of applications is 20.02.2023 up to 5.00 PM and verification of Original Certificates will be on 24.02.2023. The selected candidate shall report Immediately for getting training.

Sd/- COLLECTOR & DISTRICT MAGISTRATE, Tirupati District.

జనారణ్యంలోకి దుప్పి



కోట: జనారణ్యంలోకి వచ్చిన చుక్కల దుప్పిని స్థానికులు ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన సంఘటన శనివారం కోట మండలంలోని రాజుపాళెంలో చోటుచేసుకుంది. దుప్పిని కుక్కలు తరుముకోవడంతో గ్రామంలోని రచ్చబండ వద్దకు రాగా స్థానికులు రక్షించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుకన్యకు దుప్పిని అప్పగించారు.

కీర్తి న్యూరోలో విజయవంతంగా పక్షవాత చికిత్స


చికిత్స తీసుకున్న శాంతమ్మతో డాక్టర్ కీర్తి

తిరుపతి తుడా : తిరుపతి–కరకంబాడి రోడ్డులోని కీర్తి న్యూరో అండ్ ఎమర్జెన్సీ ఆస్పత్రిలో 80 ఏళ్ల మహిళకు పక్షవాత చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్టు డాక్టర్ కీర్తి తెలిపారు. శ్రీకాళహస్తికి చెందిన కె.శాంతమ్మకు రెండోసారి పక్షవాతం తీవ్రస్థాయిలో రావడంతో అత్యవసర చికిత్స కోసం చేర్పించారని తెలిపారు. దీంతో ఆమె గంటలోనే పూర్తిగా కోలుకున్నారని చెప్పారు. పక్షవాతం సోకిన గంటలోపు చికిత్స తీసుకుంటే పూర్తిగా వ్యాధిని నయం చేయవచ్చని వివరించారు.

యువకుడి అరెస్ట్

చిల్లకూరు: జాతీయ రహదారిపై వెళుతున్న లారీలను నిలిపి డ్రైవర్లపై దౌర్జన్యం చేసి వారి నుంచి నగదు లాక్కెళ్లిన ఓ యువకుడిని శనివారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్టు పోలీసులు తెలిపారు. వారి కథనం.. చిల్లకూరు సమీపంలోని శారదానగర్ ప్రాంతానికి చెందిన వలిపి శీను ఈనెల 2వ తేదీన వరగలి క్రాస్ రోడ్డు ప్రాంతంలో ఓ లారీని నిలిపి డ్రైవర్‌పై బీరు బాటిల్‌తో దాడిచేశాడు. తర్వాత అతని నుంచి నగదు లాక్కెళ్లాడు. దీనిపై లారీ డ్రైవర్ ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సత్యవేడు శాఖ- 2793. తిరుపతి జిల్లా

స్వాధీనతా ప్రకటన(లాంఛనంగా)
రూల్ నెం.8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కోసం)

[illegible]

తేది:31.01.2023, ప్రదేశం: సత్యవేడు — సం- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా